క్లుప్తంగా

మండప నిర్మాణానికి విరాళం



బచ్చన్నపేట: మండల కేంద్రంలోని శివ భక్త మార్కండేయ ఆలయంలోని పద్మశాలి భవనంలో కల్యాణ మండప నిర్మాణానికి దాత మంగళంపల్లి మహాలక్ష్మి, కృష్ణమూర్తి దంపతులు రూ.1,00,116 విరాళాన్ని అందించినట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండప నిర్మాణానికి విరాళాలు అందజేసేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆలయానికి..



తరిగొప్పుల: మండలకేంద్రంలో నిర్మించ తలపెట్టిన దుర్గామాతా దేవాలయానికి మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రూ.50 వేలు, భూక్య జుంలాల్ నాయక్ రూ.5,116లు శుక్రవారం అందజేశారు. విరాళం అందించిన వారికి అర్జుల మధుసూధన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

నియామకం


భీములు అధ్యక్షుడు

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన గుంటి భీములును బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా మోటం రాములు నియమించినట్లు మండల నాయకుడు జనగామ యాదగిరి శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ వచ్చేలా కృషిచేస్తామన్నారు.

ఎన్నిక


అన్వేష్‌నాయక్ అధ్యక్షుడు

దేవరుప్పుల: భారతీయ జనతా పార్టీ అనుబంధ ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడిగా మూడ అన్వేష్‌నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో గిరిజనుల పాత్ర కీలకంగా ఉండేలా మోర్చా ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు చేపడుతామన్నారు.

చేయూత

స్టేషన్‌ఘన్‌పూర్: డివిజన్‌కేంద్రానికి చెందిన కొలిపాక అహల్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. కాగా బాధిత కుటుంబానికి బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ 50 కిలోల బియ్యం అందించారు. యూత్‌జిల్లా నాయకుడు ఇల్లందుల నరేష్, ఇల్లందుల రాజు, సింగపురం రమేష్, గట్టు చిరంజీవి, రేండ్ల రాజు తదితరులు ఉన్నారు.

పరామర్శ



చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన పార్నంది ఉప్పలయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి గ్రామానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

చికిత్స పొందుతూ నాయకుడి మృతి


గంగారావు (ఫైల్)

దేవరుప్పుల: అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యూసీసీఆర్ఐ(ఎంఎల్) నాయకుడు, మండలంలోని కోలుకొండకు చెందిన గోల గంగారావు(46) పరిస్థితి విషమించి శుక్రవారం మృతి చెందాడు. కాగా, గంగారావు మృతదేహానికి సీపీఐ(ఎంఎల్)మాస్‌లైన్ తెలంగాణ రాష్ట్ర నాయకులు గద్దం సదానందం, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ చిన్ననాటి నుంచే కమ్యూనిస్టు భావాలతో పెరిగి తన చివరి శ్వాస వరకు నిత్యం ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి గంగారావు మరణం తీరని లోటని అన్నారు. రాష్ట్ర నాయకులు కర్రె సత్యనారాయణ, జేరుపోతుల ఉపేందర్, సిపిఐ నాయకులు నల్ల పెద్ద మైసయ్య తదితరులు ఉన్నారు.

సీపీఐ సీనియర్ నాయకుడు..

రఘునాథపల్లి: మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు జిట్టె వెంకటయ్య (88) అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న సీపీఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి ఖిలాషాపూర్ చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ వెంకటయ్య మృతి సీపీఐకి తీరని లోటన్నారు. నాయకులు ఉడుత మల్లేశం, జిట్టె వీరస్వామి, కావటి కొమురయ్య, శాగ యాదగిరి, గట్టుమల్లు, నాగయ్య, రవి తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర


దేవరుప్పుల: రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ పరశురామ్‌నాయక్


లింగాలఘణపురం: అవగాహన కల్పిస్తున్న ఏఈఓ స్పందన


బచ్చన్నపేట: ధాన్యం బస్తాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రఘురామకృష్ణ

దేవరుప్పుల : ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని పాలకుర్తి వ్యవసాయ సంచాలకులు ఎ.పరశురామ్‌నాయక్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని కామారెడ్డిగూడెం, సింగరాజుపల్లి, కడవెండి, పెద్దమడూరు, దేవునిగుట్ట తండాల్లో శుక్రవారం ధాన్యం కొనుగోళ్లు..నాణ్యత ప్రమాణాల తీరుపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. లాభాపేక్షలేకుండా డీఆర్‌డీఏ ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో అన్నదాతలకు బాసటగా నిలిచేందుకు ప్రభుత్వం తలపెట్టిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే ధాన్యం విక్రయించాలన్నారు. ఏ గ్రేడ్‌కు రూ.2,203, కామన్‌గ్రేడ్‌కు రూ.2,183 ధర కల్పిస్తారని, ఇందుకు రైతులు విధిగా తాలు, మట్టి లేకుండా 17 శాతం తేమ వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టాలన్నారు. ఎఇఓలు సూదగాని సాగర్, సంతోష్, భాస్కర్, సాయికిరణ్, అరుణశ్రీ పాల్గొన్నారు.

ప్రైవేట్‌గా ధాన్యాన్ని విక్రయించకండి

లింగాలఘణపురం: రైతులు ప్రైవేట్ వ్యాపారస్తులకు ధాన్యాన్ని విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని ఏఈఓలు, పీఏసీఎస్ సీఓ కోరారు. శుక్రవారం మండలంలోని లింగాలఘణపురం, కొత్తపల్లి, నెల్లుట్ల, కళ్లెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఏఈఓలు స్పందన, శ్రీనివాసు, అపూర్వ, పీఏసీఎస్ సీఈఓలు శ్రీనివాసు, మల్లేశం పాల్గొన్నారు.

మిల్లులకు ధాన్యం తరలించాలి

బచ్చన్నపేట: కొనుగోలు కేంద్రాల్లో ఎండి, తాలు పట్టిన ధాన్యంను త్వరగా మిల్లులకు తరలించాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. వర్షాలు కురిసే సూచనలు ఉన్న దృష్ట్యా రోజుకు ఎంత సాధ్యమైతే అన్ని ధాన్యం బస్తాలను తూకం వేసి మిల్లులకు తరలించాలని సూచించారు. గన్నీ బ్యాగులు, లారీల కొరత లేకుండా చూస్తామన్నారు. రైతులు ధాన్యాన్ని వ్యవసాయ బావుల వద్దే ఆరబెట్టి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సీసీ విజయలక్ష్మి, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

బచ్చన్నపేట: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయంలో రైతులు నాణ్యతా ప్రమాణాలను తప్పకుండా పాటించాలని మండల వ్యవసాయ అధికారి విద్యాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బచ్చన్నపేట, కొన్నె, కేసిరెడ్డిపల్లి, పోచన్నపేట, నాగిరెడ్డిపల్లి, మన్‌సాన్‌పల్లి, కట్కూర్ గ్రామాల్లో ఆయన పర్యటించి కొనుగోలు కేంద్రాలను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సీఈఓ కాశ బాలస్వామి, ఏఈఓలు, నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ సమస్య పరిష్కరించాలి

నమిలిగొండలో గ్రామస్తుల నిరసన


వాటర్‌ప్లాంట్ వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

స్టేషన్‌ఘన్‌పూర్: వాటర్‌ప్లాంట్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని నమిలిగొండ గ్రామంలోని ఐజల్ వాటర్ ప్లాంట్ వద్ద గ్రామస్తులు శుక్రవారం నిరసన తెలిపారు. వాటర్‌ప్లాంట్ నిర్వహణను ఐజల్ బాధ్యులు, గ్రామ పంచాయతీ అధికారులు ఎవ్వరూ పట్టించుకోవడం లేదంటూ నినాదాలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు గాదె రాజు, కందుకూరి ప్రవీణ్, పెదపూండ్ర రాజు మాట్లాడారు. గ్రామంలో గ్రామ పంచాయతీకి చెందిన రూమ్‌లో పదేళ్ల క్రితం ఐజల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారని, గ్రామ పంచాయతీకి చెందిన బోర్‌తోనే ప్లాంట్ నడుస్తుందన్నారు. మొదట్లో 20 లీటర్ల క్యాన్‌ను రూ.5లకు ఇచ్చేవారని, ప్రస్తుతం రూ.7 తీసుకుంటున్నారన్నారు. అయితే మొదట్లో ఫిట్ చేసిన మిషనరీ ఇంత వరకూ మరమ్మతులు చేయకపోవడంతో సాంకేతిక పరమైన లోపాలతో పలుమార్లు ప్లాంట్ బంద్ కావడం జరిగిందన్నారు. ప్లాంట్‌లో మిషనరీ చెడిపోవడంతో తూతూమంత్రంగా ఫిల్టర్ అయిన నీటిని సరఫరా చేశారని, దాంతో పలువురు కలుషిత నీటితో ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అయితే రెండు నెలల నుంచి నిర్వహణ మొత్తం బంద్‌చేయడంతో ప్రస్తుత వేసవికాలంలో తాగునీటికి ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. 4 కి.మీ దూరంలో ఉన్న స్టేషన్‌ఘన్‌పూర్‌కు వెళ్లి మినరల్ వాటర్ తెచ్చుకోవాల్సి వస్తుందని వాపోయారు. ప్లాంట్ నడవడం లేదని పలుమార్లు చెప్పినా ఐజల్ బాధ్యులుగాని, గ్రామ పంచాయతీ అధికారులు గాని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్లాంట్ బంద్ అయినా వాటర్‌ప్లాంట్ ముందుండే స్కానర్ తీసేయలేదని, దాంతో ఎవరైనా నీటి కోసం వెళితే స్కాన్ చేస్తే డబ్బులు పోతున్నాయేగాని నీరు రావడం లేదని తెలిపారు. గ్రామస్తుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని, ఇంత జరుగుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తక్షణమే స్పందించి వాటర్‌ప్లాంట్‌లో నూతన మిషనరీ ఏర్పాటు చేసి శుద్ధీకరణ చేసిన నీటిని సరఫరా చేయాలని, లేనిపక్షంలో ప్లాంట్‌ను బంద్ చేసి మిషనరీ తమకు అప్పగించి వెళ్లాలని, అవసరమైతే గ్రామస్తుల ఆధ్వర్యంలో మరో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అట్ల రాజు, పెండెల రమేష్, పదిర శ్రావణ్, దాసి రాజు, పాలెపు సతీష్, భానుచందర్, వెంకన్న, పులి రమేష్, సత్తిరెడ్డి, గడ్డం చందు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక


కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

జనగామ: జనగామ బీఆర్‌ఎస్, కురుమ సంఘం నాయకులు పలువురు డీసీసీ అధ్యక్షుడు, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రె స్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్టన్ మైదానంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారిలో ప్రముఖ డాక్టర్ రాజమౌళి, మాజీ కౌన్సిలర్ వెన్నెం శ్రీలతసత్యనిరంజన్‌రెడ్డి, భక్త తుకారం, వనజారెడ్డి, కురుమ సంఘం ప్రతినిధులు మల్లేశం, వైకుంఠంతో పాటు వందలాది మంది ఉన్నారు.

17న రాములోరి చిత్రపటం ఆవిష్కరణ

చిల్పూరు: ఈనెల 17వ తేదీ శ్రీరామనవమిని పురస్కరించుకుని రాములోరి చిత్రపటాలను ఆవిష్కరించనున్నట్లు సీతారామచంద్ర స్వామి సేవా సొసైటీ బాధ్యులు తెలిపారు. నష్కల్ గ్రామంలో శుక్రవారం వారు మాట్లాడుతూ నష్కల్ ఆలయంలోని విగ్రహాలు కాకతీయుల కాలంలో ఏర్పాటు చేయగా వాటిని చాలా మంది భక్తులు కనులారా చూడలేదని అన్నారు. అందుకే ప్రతీ ఇంటిలో చిత్రపటం ఉండే విధంగా స్వామి వారి కల్యాణం పూర్తి కాగానే సొసైటీకి విరాళం అందించిన మొదటి 108 మంది దాతలకు ఉచితంగా అందజేస్తామన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో యువత సత్తా చాటాలి


మాట్లాడుతున్న రాజేష్‌నాయక్

కొడకండ్ల: పార్లమెంట్ ఎన్నికల్లో యూత్ నాయకులు ఉత్సాహంతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యకు భారీ మెజార్టీ వచ్చేలా కృషి చేసి యూత్ సత్తాను చాటాలని పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్ కోరారు. శుక్రవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల యూత్ అధ్యక్షుడు దూదిమెట్ల యాకేష్ అధ్యక్షతన జరిగిన యూత్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు అనుగుణంగా నేరవేరుస్తున్న సంక్షేమ పథకాలతో పాటు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి భారీ మెజార్టీయే లక్ష్యంగా పనిచేయాలన్నారు. సోషల్ మీడియాలో ప్రతిపక్ష పార్టీల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలన్నారు. సమావేశంలో నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి రాము, పట్టణ అధ్యక్షుడు రవిందర్,గుంటుక శ్రీకాంత్, వెంకన్న, స్వామి, అయిలబోయిన శ్రీకాంత్, సతీష్, కనకయ్య, వినోద్, నాగరాజు, రాకేష్, సుధాకర్, రాజు పాల్గొన్నారు.

హనుమాన్ దీక్ష పవిత్రమైనది


హనుమాన్ మాలధారులతో రవిగౌడ్

రఘునాథపల్లి: హనుమాన్ దీక్ష పవిత్రమైనదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రవిగౌడ్–స్వప్న దంపతుల ఆధ్వర్యంలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి ఆంజనేయస్వామికి చందనం వేశారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో హనుమాన్ మాలధారులకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో హనుమాన్ మాలదారులు కొన్నె సతీష్, కందుల అనిల్‌కుమార్, మరాటి శ్రీశైలం, కోళ్ల సందీప్, సూర్యతేజ, నోముల మహేందర్, ద్వావర మహేష్, పేర్ని అనిల్, అడ్డూరి అనిల్, నితిన్, నాగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి


స్టేషన్‌ఘన్‌పూర్: సన్నాహక సమావేశంలో రమణారెడ్డి తదితరులు


జఫర్‌గఢ్: సమావేశంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు


చిల్పూరు: మాట్లాడుతున్న సంపత్‌కుమార్

స్టేషన్‌ఘన్‌పూర్: భారత రాష్ట్ర సమితికి కార్యకర్తలే బలమని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని రైతు బంధు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని నమిలిగొండ, పాంనూర్, విశ్వనాథపురం, తానేదార్‌పల్లి, చంద్రుతండ గ్రామాల్లో గురువారం నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, పాంనూర్‌గ్రామశాఖ అధ్యక్షుడు ఇనుగాల సంపత్‌రెడ్డి, నాయకులు గాదె రాజు, కోల హరిక్రిష్ణ, ఆగారెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాటికొండ క్లస్టర్‌లో..

తాటికొండ, జిట్టెగూడెం, కొత్తపల్లి గ్రామాల్లో జరిగిన బీఆర్‌ఎస్ గ్రామస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పార్టీ జిల్లా నాయకుడు అక్కినపెల్లి బాలరాజు హాజరై మాట్లాడారు. గంగుల శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం శ్రీనివాస్, జయపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు శ్రీధర్‌రెడ్డి, నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ శ్రేణులను పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల అధ్యక్షుడు గణేష్, నాయకులు పాల్గొన్నారు.


రఘునాథపల్లి: మాట్లాడుతున్న ప్రభాకర్

పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

జఫర్‌గఢ్: గ్రామ స్థాయిలో బీఆర్‌ఎస్ పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలని నర్మెట జెడ్పీటీసీ సభ్యుడు మాలోత్ శ్రీనివాస్‌నాయక్, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు రామిని శివరాజు, నాయకులు హరిగల శ్రీరాం, క్లస్టర్ ఇన్‌చార్జ్ తాటికాయల వరుణ్ కోరారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని తమ్మడపల్లి (జి), ఓబులాపూర్, జఫర్‌గఢ్, మగ్దుంతండా, అల్వార్‌బండాతండా, రేగడితండా తదితర గ్రామాల్లో బీఆర్‌ఎస్ గ్రామ కార్యకర్తల సమావేశాలను శుక్రవారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో వారు మాట్లాడారు. సమావేశంలో నాయకులు కోత్వాల కుమార్, సింగారపు శ్రీధర్, కాట కృష్ణ, డైటి స్వామి, వేల్పుల యాదగిరి, మారపల్లి కర్ణాకర్ పాల్గొన్నారు.

'కడియం కావ్యను ఓడించండి'

రఘునాథపల్లి: తన కూతురు కోసం కన్నతల్లి లాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచిన కడియం శ్రీహరికి గుణపాఠం చెప్పేందుకు.. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ఓటమి లక్ష్యంగా పార్టీ శ్రేణులు అవిశ్రాంతిగా కృషి చేయాలని బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కందుకూరి ప్రభాకర్ పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రామచంద్రగూడెం, మండలగూడెంలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎంపీటీసీ శాగ నాగరాజు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు కుర్ర కమలాకర్‌గౌడ్, శివరాత్రి రాజు, గూడ కిరణ్, మోరె మోహన్‌రావు, యామంకి కృష్ణ పాల్గొన్నారు.

నాయకులు వెళ్తే పార్టీకి ఎలాంటి నష్టం లేదు

చిల్పూరు: నాయకులు పార్టీ నుంచి వెళ్లి పోయినంత మాత్రాన పార్టీకి ఎలాంటి నష్టం లేదని కొమురవెల్లి ఆలయ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు మేక సంపత్‌కుమార్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నష్కల్ గ్రామంలో పార్టీ మండల నాయకుడు జనగామ యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అరూరి స్వామి, చిర్ర రాజు, రచ్చ రవీందర్, బాలరాజు, గాలి ప్రవీణ్ పాల్గొన్నారు.

'ప్రశ్నించే గొంతుకను గెలిపించండి'


జనగామ రూరల్: యశ్వంతాపూర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

జనగామ రూరల్: నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేసే ప్రశ్నించి గొంతుకను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని యశ్వంతాపూర్, చీటకోడూర్, చౌడారంలో సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ జాహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. నాయకులు పోత్కనూరి ఉపేందర్, మండల నాయకులు బోట్ల బాబు, మహిళలు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడి, ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్ కోరారు. శుక్రవారం మండలంలోని గోపాల్‌నగర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి జహంగీర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నాయకులు రామగళ్ల అశోక్, అన్నెబోయిన రాజు, పర్వతం నర్సింహులు, కంత్రి అయిలయ్య, ఉమా, కవిత, శోభ, వరలక్ష్మి, వసంత, విజయ, లక్ష్మి పాల్గొన్నారు.

దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న పూర్ణచందర్

బచ్చన్నపేట: ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికే చలి వేంద్రాల ఏర్పాటు అని పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ప్రముఖ వ్యాపారవేత్త జిల్లా నారాయణ జ్ఞాపకర్థం ఆయన భార్య విజయమ్మ, కుమారులు జిల్లా హరికిషన్, శ్రీనివాస్ చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ ఎంపీటీసీలు నల్లగోని పుష్ప, అల్వాల రాధ, నల్లగోని బాలకిషన్‌గౌడ్, ఎల్లారెడ్డి, కేశయ్య, రాజు, యాదగిరి, నాగయ్య, బషీర్‌తోపాటు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థులకే ఎమ్మార్పీఎస్ మద్దతు


మాట్లాడుతున్న మంద కుమార్ మాదిగ

పాలకుర్తి: ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా ఉన్న బీజేపీ ఎంపీ అభ్యర్థులకే ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ, వీహెచ్‌పీఎస్ మద్దతు ఇస్తుందని జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ అన్నారు. శుక్రవారం ఆయన పాలకుర్తిలో ఎంఆర్పీఎస్ నాయకుల సమావేశంలో మాట్లాడారు. మాదిగల సంక్షేమం కోసం కృషి చేసే అరూరి రమేశ్‌ను ఎంపిగా గెలిపించాలని కోరారు. నాయకులు చెరిపెల్లి యాదగిరి స్వామి,దండు రమేష్, జలగం నరేష్ , పడమటింటి నర్సింహ్మ,వశాపాక కుమార్, వంగాల సంపత్, బోయిన ఉప్పలయ్య పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు


వాహనం తనిఖీ చేస్తున్న సీఐ మహేందర్‌రెడ్డి

కొడకండ్ల: రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండలకేంద్ర శివారులో స్థానిక ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ సీఆర్‌పీఎఫ్ పోలీసులతో వాహనాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో రిజిస్ట్రేషన్ నంబర్లు లేని డీసీఎం, ట్రాక్టర్, రెండు కార్లు, ఒక టాటాఏస్, ట్రాలీ ఆటో, రెండు ద్విచక్ర వాహనాలను సీఐ సీజ్ చేశారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలను తప్పక పాటిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సీఐ కోరారు.

ప్రతిష్ఠాపనోత్సవాన్ని విజయవంతం చేయండి


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కొడకండ్ల: మండలంలోని రామవరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శనివారం నుంచి ప్రారంభమయ్యే సీతాలక్ష్మణహనుమత్సమేత రామచంద్రస్వామి ప్రతిష్ఠాపనలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. శనివారం చతుస్థానార్చన, ద్వారతోరణ ధ్వజ కుంభారాధన, అగ్నిప్రతిష్ఠ వాస్తు ఆరాధన, కర్మాంగస్నపనము, వేదేతిహాసపురాణ ప్రబంధ పారాయణం, విష్ణుసహస్రనామ పారాయణం, ఆదివారం కలశ స్నపనాభిషేకం, శయనాధివాసములు, ఆదివాస హోమాలు, సోమవారం ప్రాణ ప్రతిష్ఠాహవనములు, మహాపూర్ణాహుతి, యంత్రప్రతిష్ఠ, మూర్తి ప్రతిష్ఠ, ధ్వజ ప్రతి ష్ఠ, శిఖర ప్రతిష్ఠ, శాంతి కల్యాణం వంటి పూజా నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

సమావేశానికి తరలిన బీజేపీ శ్రేణులు



పాలకుర్తి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం మడికొండలో జరిగిన బూత్ అధ్యక్షుల సమావేశానికి మండల అధ్యక్షుడు దుంపలి సంపత్ ఆధ్వర్యాన పార్టీ శ్రేణులు శుక్రవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మనోహర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి భారీ మెజార్టీ వచ్చేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మండల మాజీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి మారం రవి కుమార్, కడుదుల నిరంజన్ రెడ్డి, పెనుగొండ సోమేశ్వర్, ఎంపీటీసీ కొడిశాల యాదగిరి, పీడీఎస్ డైరక్టర్ కాంతమ్మ, రామారావు, వెంకన్న, మహేందర్ ఉన్నారు.